శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక శ్రీ పొట్టిశ్రీరాములు





**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచారని నగరపాలక సంస్థ మేయర్ పి.స్రవంతి తెలిపారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు వర్థంతిని పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి గురువారం మేయర్ స్రవంతి, కమిషనర్ హరితలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్‌లు మాట్లాడుతూ తెలుగు జాతి ప్రతినిధిగా నిలిచి బాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి శ్రీ పొట్టిశ్రీరాములు జీవితాన్ని అర్పించారని వెల్లడించారు. మహాత్మాగాంధీ పిలుపుతో సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం పొట్టిశ్రీరాములు ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు పని చేయాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో అమరజీవికి ఘన నివాళి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు 70వ వర్థంతి సందర్భంగా స్మృతులు, సేవలను స్మరించుకుంటూ తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని జిల్లా ఎస్పీ విజయరావు కొనియాడారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి అని అన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన కృషి, దీక్ష ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వచ్చిందని వివరించారు. పొట్టిశ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. మహోన్నత వ్యక్తి తన ఆశయ సాధనతో కఠోర నిర్ణయంతో దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారని, అందుకే గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం తెలుగువారు, నెల్లూరు జిల్లా ప్రజలు గర్వించదగ్గ విషయం అని ఈ సందర్భంగా తెలిపారు. ఆంధ్రరాష్ట్ర అవతరణతో పాటు భారతదేశంలో బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయ్యాడని హరిజనుల ఉద్ధరణ, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘమన్నారు.

## రాపూరులో నూతన సర్కిల్ కార్యాలయం ప్రారంభం



**రాపూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త** జిల్లాల విభజన తరువాత నూతనంగా ఏర్పాటు అయిన రాపూరు పోలీస్ సర్కిల్ కార్యలయాన్ని గురువారం వెంకటగరి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి,జిల్లా ఏస్పీ విజయారావు, జిల్లా ఏఎస్పి హిమావతి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్నలతో కలసి ప్రారంబించారు. అంతకు ముందు వారు కార్యలయం ఆవరణలో తులసికోట వద్ద జ్యోతి ప్రజ్వలన నిర్వహించి, మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఏస్పీ విజయారావు మాట్లాడుతూ రాపూరులో నూతనంగా పోలీస్ సర్కిల్ కార్యలయం ఏర్పాటుకు మాజీమంత్రి, వెంకటగిరి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. సర్కిల్ కార్యయలయం ఏర్పాటు ద్వారా నేరల సంఖ్యను తగ్గించడంతో పాటు, శాంతి భద్రతల పరవేక్షణ సులువు అవుతుందని తెలిపారు. ఏఏస్పీ హిమావతి మాట్లాడుతూ సర్కిల్ కార్యలయం ఏర్పాటుకు జిల్లా పోలీస్ బాస్ విజయారావు, వెంకటగరి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిలు ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాపూరు వంటి వెనుకబడిన మండలంలో సర్కిల్ కార్యలయం ఏర్పాటుకు ఉన్నతాధికారులకు అనేక నివేధికలను పంపి జిల్లా ఏస్పీ విజయారావు ఇక్కడ సర్కిల్ కార్యలయం ఏర్పడేలా చర్యలు చేపట్టారని తెలిపారు.అలాగే ఈ మండలంలో వున్న కండలేరు పోలీస్ స్టేషన్ భవనం శిధిలావస్ధకు చేరుకుందని, దీంతో పాటు కలువాయి లో వున్న పోలీస్ స్టేషన్ కూడా నూతన భవనం అవసరమని వీటి నిర్మాణానికి సంబందించి చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు తన వంతు పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. కలువాయిలో కలువాయమ్మ ఆలయం వద్ద వున్న పోలీస్ స్థలాన్ని భక్తులకు వినియోగించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని ఆయన ఈ సందర్బంగా ఏస్పీ ని కోరారు.ఈ సమావేశంలో ఆత్మకూరు డిఏస్పి కోటిరెడ్డి,జడ్పీ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్న, రాపూరు సోసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి,రాపూరు సర్పంచ్ బి. జయమ్మ,జడ్‌పిటీసి బులగాకుల అనీల్ కుమార్ రెడ్డి, యంపీపీ శ్రీ లక్ష్మీ, మండల కోఆప్షన్ సయ్యద్, రాపూరు బిట్ 2 యంపీటీసి రేవూరు రామచంద్రయ్య,రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ ఎన్.నాగమళ్ళేశ్వర రావు, రాపూరు, కలువాయి, కండలేరుడ్యాం,సైదాపురం ఎస్ఐలు ఎన్.కాంతి కుమార్, ఎన్.ప్రభాకర్,పి. అనూషా, యం. ఉమాశంకర్, రాపూరు ఏఎస్ఐ వెంకటేశ్వర రావు, రాపూరు, కలువాయ, సైదాపురం మండలాలపరిధిలోని మహిళా పోలీసులు, స్టేషన్ సిబ్బంది, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## జిల్లాలో శ్రీపొట్టిశ్రీరాములు జన్మించడం గర్వకారణం



**నెల్లూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** శ్రీపొట్టిశ్రీరాములు ఈ జిల్లాలో జన్మించడం మనకు గర్వకారణమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్‌లు కొనియాడారు. గురువారం మినిబైపాస్‌రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీపొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని దర్శి.హరికృష్ణ ఆధ్వర్యంలో మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, అబ్దుల్‌అజీజ్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు, నగరంలోని ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్రాసు నుంచి తెలుగు వారికి విముక్తి కలిగించాలని ప్రత్యేక రాష్టం ఏర్పాటు చేయలని 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తెలుగు వారి కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టిశ్రీరాములని అన్నారు. ఆనాడు పెద్ద ఆశయంతో వారితో కలిసి వందలమంది ప్రత్యేక ఆంధ్రరాష్టం కోసం పోరాటం చేశారని, నేడు జగన్‌రెడ్డి పరిపాలనలో మాది ఆంధ్రా అని చెప్పుకునేందుకు సిగ్గుపడి, తల దించుకోవాల్సిన పరిస్థితికి తీసుకొచ్చాడన్నారు. పొట్టిశ్రీరాములు జువ్వలదిన్నె గ్రామం పర్యాటక కేంద్రంగా ఉండాలని, నారా.చంద్రబాబునాయుడు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేశారన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలతో మనందరం గౌరవంగా బతుకుతున్నామని, వాటిని జగన్, వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కారని శ్రీరాములు ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్ళి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, కప్పిర.శ్రీనివాసులు, పనబాక.భూలక్ష్మి, దొడ్డపనేని.రాజానాయుడు, జలదంకి.సుధాకర్, సాభిర్‌ఖాన్, కనపర్తి.గంగాధర్, కప్పిర.రేవతి, శ్రీహరిరెడ్డి, రూపక్, ఆకుల.రాజేష్, అశోక్, మిర్చి.రవి, బొమ్మి.సురేంద్ర, బ్రహ్మంగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మలేరియా అధికారిగా డాక్టర్ బ్రిజిత



**నెల్లూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** కావలి డిప్యూటీ డిఎంహెచ్‌ఓగా పనిచేస్తున్న డాక్టర్ బ్రిజిత గురువారం జిల్లా మలేరియా అధికారిగా సంతపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఎసి) స్వీకరించారు. ఇంతకుముందు పనిచేస్తున్న మలేరియా అధికారి హుస్సేనమ్మ 6 నెలలపాటు ప్రసూతి సెలవులపై వెళ్ళడంతో ప్రస్తుతం ఆస్థానంలో డాక్టర్ బ్రిజితకు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. పలువురు మలేరియా విభాగపు సిబ్బంది, డాక్టర్లు ఆమెకు పుష్పగుచ్ఛం అందచేసిఇ అభినందించారు. డాక్టర్ బ్రిజిత మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగీ, చికున్ గన్యా లాంటి కేసులను అరికట్టేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకుంటే ఈ వ్యాధులు రావన్నారు. అందువల్ల ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో నీరు నిలబడకుండా చూసుకోవాలని కోరారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఆరోజు నీటిని పాత్రలు, తొట్టి, డ్రమ్ములు టాంక్ వంటి తదితర వాటిలో నిల్వ ఉంచకుండా శుభ్రపరుచుకోవాలన్నానరు. అప్పుడే దోమలను నియంత్రించగలమని పేర్కొన్నారు. ఎక్కడైనా మలేరియా, డెంగీ లాంటి కేసులు వస్తే వెంటనే గ్రామంలో వైద్యశాఖకు చెందిన ఆశా, ఎఎన్ఎంలకు తెలియచేయాలన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



**సంగం డిసెంబర్ 15 ప్రభాతవార్త** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో జాతీయ రహదారిపై కారు ఒ వ్యక్తి ని ఢీకొనిగా అతను గాయాలుపాలై వైద్యశాలలో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు తిరుమలేష్ అనే వ్యక్తిని వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో ఉన్న ఆయనను వైద్యశాలకు తరలించారు.హాస్పటల్‌లో చికిత్స పొందుతు మృతి చెందాడు. ఎస్ఐ నాగార్జునరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి గిరిజన కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం



**మనుబోలు, డిసెంబరు 15 ప్రభాతవార్త** ప్రతి గిరిజన కుటుంబానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసే బాధ్యత తనదని రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ డిఇ వరప్రసాద్, ఎఇ రవికుమార్‌ల ఆధ్వర్యంలో మంత్రి కాకాణి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో 2700 మంది గిరిజనుల కుటుంబాలు వున్నాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇంటి నిర్మాణానికి ఇచ్చే లక్షా 80 వేల రూపాయలు కాకుండా పేద నిరుపేద గిరిజనులకు అదనంగా పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే కోటి 25 లక్షల రూపాయలు సిఎస్ఆర్ నిధులు సేకరించి పంపిణీ చేశామన్నారు. మనుబోలు మండలంలో గిరిజనులకు 26 లక్షల రూపాయలు చెక్కులు ఇస్తున్నట్లు తెలిపారు. మనుబోలు, బండేపల్లి, కాగితాలపూరు, కొమ్మలపూడి, లక్ష్మీనరసింహపురం గ్రామాలకు చెక్కులు ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిపోయిన గిరిజనులకు మరో నాలుగు కోట్ల రూపాయలు సిఎస్ఆర్ నిధులు సేకరించి గిరిజనులకు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహయం చేస్తామని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పడంతో గిరిజనులు, పార్టీ నాయకులు చప్పట్లు కొట్టి స్వాగతించారు. అనంతరం లోతట్టు గ్రామాల్లోని కొలనకుదురు, కట్టువపల్లి, బద్వేలు గ్రామాలలో మంత్రి కాకాణి, జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు, మండల వ్యవసాయాధికారులు ఎస్కే జకీరు, జనార్ధన్‌రెడ్డితో కలిసి పర్యటించారు. కట్టువపల్లి గ్రామంలో ఇటీవల గుండాల భరత్‌కుమార్ ఆకస్మికంగా మృతి చెందిన సంగతి తెలిసిందే.వైఎస్ఆర్‌సిపి నాయకుడు గుండాల ఆదినారాయణ కుటుంబానికి వెళ్లి పరామర్శించి సానుభూతి ప్రకటించారు. తిరిగి మనుబోలు చేరుకొని స్వర్గీయ బొమ్మిరెడ్డి వెంకురెడ్డి కర్మక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుధీర్, ఎంపిపి గుండాల వజ్రమ్మ, వైస్ ఎంపిపి తిక్కవరపు వెంకట రమణారెడ్డి, ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు, సర్వేపల్లి నియోజకవర్గ స్పెషలాఫీసర్ వెంకట సుబ్బారెడ్డి(హార్టికల్చర్), నెట్‌కాఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, హౌసింగ్ డిఇ వరప్రసాద్ రావు, ఎఇ రవికుమార్, పంచాయతీరాజ్ డిఇ పి.సూర్యచంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కార్తీక్‌రెడ్డి, ఎంపిటిసిలు దువ్వూరు రాజేశ్వరి, తుపాకుల కల్పన,పశుసంవర్ధక శాఖ జెడి గురువారెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ రవికుమార్, వైసిపి నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీందర్‌రెడ్డి, ఎడం మల్లికార్జునరెడ్డి, చేడిమాల బుచ్చిరెడ్డి, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, మన్యమాల సుధీర్‌రెడ్డి, గుమ్మడి వెంకట సుబ్బయ్య, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి రామసుబ్బానాయుడు, ఎల్లంటి మధురెడ్డి, కోడూరు విజిల్‌రెడ్డి, కసిరెడ్డి ధనుంజయరెడ్డి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, కొండూరు రామచంద్రారెడ్డి, నువ్వూరు పద్మనాభరెడ్డి, సర్పంచ్‌లు చెముడుగుంట ఏడుకొండలు,తూపిలి వెంకట రమణయ్య, బి.వేణు, మరుపూరు మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగనిరతి వెలకట్టలేనిది



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అశువులు బాసిన అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగనిరతి వెలకట్టలేనిదని ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ దేశ సేవలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పొట్టిశ్రీరాములు వర్థంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అమరజీవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జనలో, రాష్ట్ర సాధనలో పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయమని, ఆ మహనీయుడిని స్మరించుకోవడం, ఆయన ఆశయ సాధనకు కృషి చేయడం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు పేరు మీద మన జిల్లా ఏర్పడడం మనందరి గర్వకారణమని, ఆయన తెలుగు ప్రజలపై చూపించిన ప్రేమ, అభిమానానికి స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ శాంతి, సత్యం, అహింస వంటి భావాలు కలిగి మంచి నడవడికతో సమాజ హితం కోసం పాటు పడాలన్నారు. విద్యార్థులందరూ దేశ సేవలో తరించిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా దేశానికి సేవలందించాలన్నారు. తొలుత నగరంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా అమరజీవి జీవిత విశేషాలను, రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషిని జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ హరిత, డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, అసిస్టెంట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తేజోవతి, శ్రీదేవి, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, అక్రమ మద్యం, ఎర్రచందనంపై ప్రత్యేక దృష్టి




**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** జిల్లాకు సంబంధించిన సెబ్ అధికారులతో గురువారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలు నందు నెల్లూరు సబ్ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ విజయరావు వార్షిక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జేడీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులను సమావేశంలో పెండింగ్ కేసుల వివరాలు, విధి నిర్వహణ పనితీరు సంబంధిత పోలీసు స్టేషన్‌ల పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ మద్యం, ఇసుక రవాణా కట్టడి, నాటుసారా స్థావరాలపై మెరుపు దాడులు, ప్రభుత్వ నిషేదిత పొగాకు ఉత్పత్తులపై ఉక్కు పాదం మోపేలా విధులు నిర్వర్తించాలని జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ప్రారంభం నాటటి నుంచి నేటి వరకు ఎంతో సమర్థవంతంగా నిఘా ఏర్పరచి ఎక్కడికక్కడ మద్యం, ఇసుక రవాణా కట్టడి చేయడమే కాక, నాటుసారా తయారీ కేంద్రాలపై నిరంతర దాడులు నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది ఎంతో చురుకుగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, జీవితాలను బలి చేసుకోవద్దని, గంజాయి ఆనవాలు ఎక్కడ ఉన్నా సహించేది లేదని హెచ్చరించారు. పెండింగ్ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలని, జిల్లాలోని అంతర రాష్ట్ర, అంతర జిల్లా చెక్ పోస్ట్‌ల వద్ద వాహనాలు తనిఖీ చేసే క్రమంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రజలు నాటు సారా తయారీ జోలికి పోకుండా అవగాహనా సదస్సులు నిర్వహించాలని, ప్రజల్లో స్వచ్ఛంధ మార్పులు తీసుకురావాలని సూచించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది అందరూ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా క్రమశిక్షణ కలిగి విధులు నిర్వర్తించాలన్నారు. విధులలో ఉత్తమ సేవలు అందించిన సెబ్ అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ అడ్మిన్ హేమావతి, సెబ్ డిప్యూటీ కమీషనర్ కె.హేమంత్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళిక మేరకు ప్రతి సమస్యను పరిష్కరించండి



**మర్రిపాడు, డిసెంబర్15ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో మూడురోజుల పాటు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అనంతరం ప్రజల సమక్షంలో అధికారులతో, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యలను ప్రణాళికల మేరకు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం శాఖల వారీగా ప్రజలు తెలిపిన సమస్యల నివేదికను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎస్టీకాలనీవాసులు తమకు గృహాలు మంజూరు చేయాలని కోరి ఉన్నారని వెంటనే వారి వివరాలను నమోదు చేసి అర్హులైనవారందరికీ గృహాలు మంజూరు చేయించాలన్నారు. సచివాలయ పరిధిలో మంజూరై ఉన్న జగనన్న ఇళ్ళు త్వరగా ప్రారంభించి పరిష్కరించేలాచూడాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తెచ్చారని వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలన్నారు. జాతీయగ్రామీణ ఉపాదిహామీ పథకం ద్వారా గ్రామంలో అవసరమైన పనులన్నింటిని గుర్తించాలని, నూతనంగా సామాజిక పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారికి త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి చేసి పెన్షన్ మంజూరయ్యేలా చూడాలన్నారు. అనంతరం ప్రతి శాఖ ద్వారా అవసరమైన అభివృద్ధి పనుల గురించి చర్చించి సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈసందర్భంగా పలువురు అందజేసినవ ఇనతిపత్రాలను స్వీకరించి ఆయా శాఖలకు అందజేసి సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి.నాగలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ వి.ఆనందరావ్, హౌసింగ్ ఎఇ రవి, పిఆర్ ఎఇ జయరామిరెడ్డి, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ కె.సునీల్, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వైసిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించండి



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఈ నెల 25 లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్‌కుమార్ మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. నవంబరు 9 నుంచి డిసెంబరు 8 వరకు జిల్లాలో చేపట్టి ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని కలెక్టర్ సీఈవోకు వివరించారు. ఓటర్ల జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించామని, ఈ నెల 25 లోగా ఫామ్స్ 6, 7, 8పై వచ్చిన అభ్యంతరాలు, క్లెయిమ్స్‌ను పరిష్కరించేలా ఈఆర్‌వోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్స్, టీచర్ల ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, డ్వామా పీడీ వెంకటరావు, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు మలోల, కరుణకుమారి, జెడ్పీ సీఈవో చిరంజీవి, తహసీల్దారు నిర్మలానంద, ఎన్నికల విభాగం అధికారి ఆషర్ పాల్గొన్నారు.

## వైసీపీ పరిపాలనలో అభివృద్ధి శూన్యం



**సైదాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ పరిపాలనలో అభివృద్ధి శూన్యమని టీడీపీ మండల అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి తెలిపారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాగనరామాపురంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కట్టా మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ పరిపాలనలో అభివృద్ధి లేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, కరెంటు బిల్లులు, ఇసుక తదితర సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఈ పరిపాలనపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షుడు కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన రమేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, వరిగొండ సురేంద్ర, రాజశేఖర్, గ్రామ నాయకులు ఆవుల కోటేశ్వరరావు, ఐటీడీపీ మండల కోఆర్డినేటర్ వెంకటరమణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లను పరిశీలించిన ఎంపీడీవో



**సైదాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:** గ్రామ వలంటీర్ల ద్వారా అర్హులైన లబ్దిదారులకు కొత్తగా మంజూరు కానున్న పింఛన్లకు సంబంధించి మండల పరిధిలోని చాగణం, కలిచేడు గ్రామంలోని సచివాలయంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొత్తగా 273 మందికి మంజూరు కానున్న పింఛన్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాల పరిశీలన



**సైదాపురం, డిసెంబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు అమలును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు.

## అమరజీవి త్యాగ ఫలమే రాష్ట్ర అవతరణ



కలువాయి డిసెంబర్ 15 ప్రభాతవార్త: అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు తాగ్యఫలమే ఆంధ్రరాష్ట్ర అవతరణ మండల విద్యాశాఖాధికారిజి సుధీర్‌బాబు పేర్కున్నారు. గురువారం శ్రీపొట్టి శ్రీరాములు 70 వ వర్ధంతి సందర్భంగా కలువాయి శ్రీవాసవీ క్లబ్ వారి సహకారంతో మండలంలోని పెన్నబద్వేల్ మెయిన్ ప్రాథమిక పాఠశాల నందు 30 మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ తదితర విద్యాసామాగ్రిని ఎంఇఒ సుధీర్‌బాబుగ్రామ సర్పంచ్ దాసరి వెంకట లక్ష్మమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరువలేమని ఆంధ్రరాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించారని,స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎ.దొరసానమ్మ,పేరెంట్ ్స కమిటి చైర్మన్ తుమ్మల లక్ష్మీదేవి,సిఆర్‌పి నాగేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బమ్మ,ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు,వెంకటసుబ్బారెడ్డి,వాసవి క్లబ్ అధ్యక్షులు సోమిశెట్టి చంద్రశేకర్,జోన్ చైర్మన్ పువ్వాడి వెంకటకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందల పులిబిడ్డ..బయపడే వ్యక్తికాదు



**కోవూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త** తాటాకు చప్పుళ్లకు... పులివెందల పులిబిడ్డ బయపడే వ్యక్తికాదని ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ఉనికిని కాపాడుకునేందుకు ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం దారుణమని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు.పడుగుపాడు పంచాయితీ బండారుమాన్యం తదితర ప్రాంతాలలో గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునైజం రాష్ట్ర ప్రజలందికి తెలుసని అన్నారు. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచి ఆయన అకాల మరణానికి కారణమైన చంద్రబాబు అసలు మనిషేకాదని అన్నారు. సొంతంగా పోటీచేసి ఏనాడు కూడా తెలుగుదేశం ఎన్నికలలో గెలిచిన దాఖలాలలు లేవని అన్నారు.బిజెపితోనే,జనసేనతోనో ,వామపక్షాలతో పొత్తులు పెట్టుకొని గెలిచారు తప్ప ఏనాడు కూడా ఒంటరిగా గెలిచిన దాఖలాలు లేవని అన్నారు.రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్న ఎన్నిల మ్యానిపెస్టులో చెప్పిన విధంగా అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పదకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని అన్నారు.రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం కావడం తధ్యమని జోస్యం చెప్పారు. ఈరాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రేనని ప్రజలు ఇప్పటికే తీర్మానించారని అన్నారు.ఇప్పటికైనా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిపైన చంద్రబాబునాయుడు అవాకులు చవ్వాకులు పేలడం మానుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా గడగడపకు వెళ్లి కరపత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి,ఎఎంసి చైర్మన్ రాదాకృష్ణారెడ్డి, డిఎల్‌డిఎ డైరక్టర్ దినేష్‌రెడ్డి,పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, ఎంపిపి పార్వతీ,వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి,జలజీవన్‌మిషన్ చైర్మన్ బాస్కర్‌రెడ్డి,పడుగుపాడు సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్,రాష్ట్ర బొందిల సంఘం చైర్మన్ కిషోర్‌సింగ్,రాధాకృష్ణా, వివిధ శాఖల అదికారులు,నేతలున్నారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములుకు జనసేన ఘననివాళి



**నెల్లూరు,డిసెంబరు15 ప్రభాతవార్త-విద్య** : అమరజీవి పొట్టిశ్రీరాములు వర్దంతిని పురస్కరించుకుని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు కార్యకర్తలు నగరంలోని స్దానిక ఆత ్మకూరు బస్టాండ్ సెంటర్‌లోని పొటి ్టశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు తెలుగువారికి ప్రత్యేకరాష్ట్రం ఉండాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం పొట్టిశ్రీరాములు ఆయన ప్రాణాను సైతం అర్పించారన్నారు. 1952 అక్టోబరు 10వ తేదీనుండి 58రోజులపాటూ ఆమరణ దీక్షను కొనసాగించి ప్రాణాలు విడిచిన అనంతరం నూతన రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకోసం యువత కృషిచేయ్యాలన్నారు. అలాగే దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత, వంటి అంతటాని తనాన్ని రూపుమాపేందుకు శాంతి యుత పోరాటాలు చేసి విజయం సాధించారని కొనియాడారు. అంతటి మహనీయుడు ఆర్యవైశ్యులు అవ్వటం తాము చేసుకున్న అదృషమన్నారు. వైకానా ప్రభుత్వం ఆర్యవైశ్యులను గోరంగా మెసగించిందన్నారు. ఆర్యవైశ్యులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గునపాఠం చెప్పనున్నామని హెచ్చరించారు. వైశ్యులను మెసగించిన వైకాపాకు పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించే అర్హత లేదని దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వంలో అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ జనసేనకి ఓటు వేసి పవన్‌కళ్యాణ్‌కు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్.ఆలియా, నగర ప్రధానకార్యదర్శి వరకుమార్, నాయకులు షేక్.సాయిబాబా, అక్కిశెట్టి శ్రీధర్, కొల్లు కళ్యాణ్, సురేష్,రేవంత్, సుల్తాన్‌బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నియోజకవర్గ పరిశీకులను కలిసిన గణపం



**విింజమూరు,డిసెంబర్15ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరి ధనుంజయరెడ్డిని వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల వైసిపి మాజీ కన్వీనర్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డిలు గురువారం కలిశారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వైసిపి బలోపేతానికి చేపట్టాల్సిన చర్యల గురించి , పరిశీలకులుగా ఎంపికైన సందర్భంగా ఈసన్మానం చేశామని గణపం తెలిపారు. త్వరలోనే పరిశీలకులు ధనుంజయరెడ్డి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ముఖ్యనేతలను, కార్యకర్తలను , పార్టీ శ్రేయోభిలాషులను స్వయంగా కలిసి పార్టీ గెలుపుకు చేపట్టాల్సిన చర్యలను దిశ,నిర్దేశం చేయనున్నారని గణపం తెలిపారు.

## బాధిత బాలుడికి ఎమ్మెల్యే భరోసా



**వింజమూరు,డిసెంబర్15ప్రభాతవార్త:** వింజమూరులోని సుజాతనగర్ కాలనీకి చెందిన నూతలపాటి మాధవ తనయుడు మహేష్ చిన్నతనంలోనే బోన్‌క్యాన్సర్ కు గురై వైద్యం చేయించుకునేందుకు ఇబ ్బందులు పడుతున్న మహేష్ కుటుంబసభ్యులకు ఉదయగిరి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాధవ కుటుంబ సభ్యులు బాలుడితో కలిసి ఎమ్మెల్యేను కలిసి తమ బిడ్డ ఆరోగ్యపరిస్థితిని వివరించడంతో చలించిపోయిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బాలుడికి అవసరమైన వైద్యఖర్చులకు సిఎం సహాయనిధి ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తక్షణ సాయం కింద 5వేల రూపాయలు ఎమ్మెల్యే తన సొంతనిధులను అందజేశారు. మాధవ దంపతులు బాబు వైద్యం కోసం ఇప్పటికే లక్షలాదిరూపాయలు ఖర్చుచేశామని, అలాగే కొంతమంది దాతలు కొంతసహాయం చేయడంతో ప్రస్తుతం వైద్యపరిక్షలు చేయించుకుంటూ ఉన్నామన్నారు. తమ బిడ్డకు అవసమైన వైద్యసహాయం అందించి ప్రాణబిక్ష పెట్టాలని వారు కోరారు.

## వింజమూరులో అమరజీవి వర్ధంతివేడుకలు

**వింజమూరు,డిసెంబర్15ప్రభాతవార్త:** వింజమూరులోని పాతబస్టాండు సెంటర్‌లో అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద 70వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ముందుగా పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా మద్దూరి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములని కొనియాడారు. దళిత జనోద్దరణుడని కొనియాడారు. ఆయన సేవలను వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బయపురెడ్డి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం, ఆమె కూతురిపై కన్ను హత్య కేసును చేధించిన వెంకటాచలం పోలీసులు



**వెంకటాచలం, డిసెంబరు 15, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం కొనసాగిస్తూ ఆమె కుమార్తెపై కన్నేశాడు. పలుమార్లు ఆమె హెచ్చరించినా వినలేదు. కుమార్తెను కోరిక తీర్చాలని అఘాయిత్యానికి పాల్పడడంతో అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళ ఎట్టకేలకు కారం చల్లి బండరాయితో మోపి హత్యకు పాల్పడింది. కసుమూరు కొండపై జూన్ నెలలో జరిగిన కూరపాటి వెంకయ్య హత్య కేసును వెంకటాచలం పోలీసులు చేధించారు. హత్యకు పాల్పడిన మోతీ నారాయణమ్మను గురువారం అరెస్టు చేయించారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ హరినాథ్‌రెడ్డి వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో హత్యకు గల కారణాలను వివరించారు. మనుబోలు మండలం చెరుకుమూడి గ్రామ కాపురస్థుడైన కూరపాటి వెంకయ్య (74) కసుమూరు కొండపై చిన్న దర్గాను ఏర్పాటు చేసుకుని భక్తులు ఇచ్చే సొమ్ముతో ఒంటరిగా జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో కసుమూరు గ్రామానికి చెందిన మోతీ నారాయణమ్మ తన భర్త చనిపోవడంతో కుమారుడు, కుమార్తెతో వెంకయ్య దర్గా పక్కనే చిన్న గుడిసెలో జీవనం సాగిస్తుండేది. ఈ క్రమంలో నారాయణమ్మతో వెంకయ్యకు పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్తా అక్రమ సంబంధంగా మారింది. అయితే వెంకయ్య కన్ను నారాయణమ్మ కుమార్తెపై పడింది. ఈ క్రమంలో పలుమార్లు వెంకయ్య నారాయణమ్మ కుమార్తెను లైంగికంగా వేధించి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. నారాయణమ్మ పలుమార్లు హెచ్చరించినా వినలేదు. దీంతో జూన్ నెల 8వ తేదీ వేకువజామున 4 గంటల సమయంలో నారాయణమ్మ కుమార్తె బయటకు వెళ్లినప్పుడు వెంకయ్య అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో నారాయణమ్మ అక్కడకు వచ్చి వెంకయ్యను కర్రతో కొట్టి నెట్టింది. దీంతో వెంకయ్య కింద పడి తలకు తీవ్ర గాయమైంది. కారం చల్లి రాయితో వెంకయ్య మొఖంపై, తలపై గాయపరిచింది. దీంతో ఆమె భయపడి అక్కడి నుంచి ఇంటికి చేరుకుంది. స్థానికులు గుర్తించి వెంకయ్యను చికిత్స నిమిత్తం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందారని డాక్టర్లు నిర్ధారించారు. దీంతో పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టారు. అయితే అప్పటి నుంచి నారాయణమ్మ వీవర్స్ కాలనీకి మకాం మార్చింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి సీఐ గంగాధర్, ఎస్ఐ అయ్యప్ప, ఐడి పార్టీ ఏఎస్ఐ గిరిధర్ తదితరులు పలు కోణాల్లో కేసును విచారించి హత్యకు గల కారణాలను రాబట్టారు. దీంతో ముద్దాయిని అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి వెల్లడించారు. కేసును త్వరితగతిన చేధించిన సీఐ గంగాధర్, ఎస్ఐ అయ్యప్ప, ఐడీ పార్టీ సిబ్బందికి డీఎస్పీ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు.

## భూ కబ్జాదారుల నుంచి నా పొలాన్ని విడిపించండి

**నెల్లూరు టౌన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:**



తమ పూర్వీకుల నుంచి జీవనాధారమైన పొలాన్ని కొందరు కబ్జా చేశారని, కబ్జాదారుల నుంచి తన పొలాన్ని విడిపించాలని బాధితుడు దారా శివయ్య ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు. గురువారం నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ న్యాయ హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బాధితుడైన దారా శివయ్య మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలం బిట్-2 పాతమిట్టపాళెంకు చెందిన తన అనుభవంలో సాగులో ఉన్న సర్వే నెంబరు 1026లో ప్రభుత్వ భూమి 3 ఎకరాల 60 సెంట్లు ఉందని, అందులో ఎకరా 50 సెంట్లు తన ఆధీనంలో ఉండగా అప్పటి అధికారులు 70 సెంట్ల భూమికి మాత్ర డీఫామ్ పట్టా మంజూరు చేశారని వివరించారు. తన పూర్వీకులకు ఆ నాటి ప్రభుత్వం భూమి ఇవ్వగా అందులో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఈ నేపథ్యంలో గత ఆరు నెలల నుంచి తన పొలంలోకి గుర్తు తెలియని రౌడీ మూకలు వచ్చి అనేక విధాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డిసెంబరు 6వ తేదీన కొందరు వచ్చి సర్వే నెంబరు 1026ను సర్వేనెంబరు 1002గా మార్చి అక్రమంగా తన భూమిలోకి ప్రవేశించి యంత్రాల ద్వారా పొలాన్ని చదును చేసి రాళ్లను పాతేశారని, ఈ హద్దులోకి ప్రవేశిస్తే అంతు చూస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై తాను డీఎస్పీకి ఈ నెల 14వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని, భూకబ్జాదారుల నుంచి తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జె.శ్రీనివాసులు, బి.రమణయ్య, డి.రాజు పాల్గొన్నారు.

## అమరజీవి ఆదర్శప్రాయుడు



**కోవూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన శ్రీపొట్టిశ్రీరాములు రాష్ట్ర ప్రజలందరికి ఆదర్శ ప్రాయుడని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ పరిధిలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అటువంటి మహానీ యుల్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి,ఎఎంసి చైర్మన్ రాదాకృష్ణారెడ్డి, డిఎల్‌డిఎ డైరక్టర్ దినేష్‌రెడ్డి,పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, ఎంపిపి పార్వతీ,వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి,జలజీవన్‌మిషన్ చైర్మన్ బాస్కర్‌రెడ్డి,పడుగుపాడు సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్,రాష్ట్ర బొందిల సంఘం చైర్మన్ కిషోర్‌సింగ్,రాధాకృష్ణా, వివిధ శాఖల అదికారులు,నేతలున్నారు.

## సర్దార్‌వల్లభాయ్ పటేల్ ఆశయసాధనకు యువత పాటుపడాలి



**నెల్లూరు,డిసెంబరు15 ప్రభాతవార్త-విద్య:** సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయసాధనకు యువత పాటుపడాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పిలుపునిచ్చారు. వల్లభాయ్‌పటేల్ వర్దంతిని పురస్కరించుకుని గురువారం జనసేన పార్టీ అధ్వర్యంలో నగరంలోని స్ధానిక పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతు స్వతంత్రానికి పూర్వమే ఇతర దేశాల్లో చదువుకుని రాజ్యాంగాన్ని రచించటంలో తనవంతు పాత్ర సర్దార్ వల్లబాయ్ పోషించారన్నారు. అనేక ఉద్యమాల్లో , స్వతంత్ర సమర పోరాటాల్లో పాలుపంచుకున్నారని కొనియాడారు. అలాగే దేశానికి ఉప ప్రధానమంత్రిగా , దేశం ఏర్పడిన తరువాత మెట్టమెదటి కేంద్ర హోంశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు భావితరాలకుస్ఫూర్తి దాయకమన్నారు. బిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాగే చిన్నచిన్న భాగాలుగా, రాజ్యాలుగా ఉన్న దేశాన్ని ఏకం చేసి అఖండ బారతాన్ని ఏర్పరచటంలో పటేల్ సఫలీకృతులు అయ్యారని తెలిపారు. ఇంతటి మహనీయులను నేడు స్మరించుకోవటం గర్వకారణమన్నారు. యువత వారి ఆయశ సాధనకు కృషిచేయ్యాలన్నారు. సమాజంలో కుల, మత, ప్రాంత , వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాంధార్, అమీన్, ప్రశాంత్‌గౌడ్,రబ్బానీ, సుబానీ, సందీప్, సంతోష్, రాజు, వెంకటేశ్వర్లు, పురంధర్, వంశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాశ్ ను కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,డిసెంబరు15 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను గురువారం విజయవాలోని ఆయన కార్యాలయంలో వైకాపా తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్ధి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వంగా కలుసుకున్నారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలను అందించి ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖ ర్‌రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ ఉపాధ్యాయు ల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేలా చొరవతీసుకోవాలని కోరటం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రయివేట్ పాఠశాలల గుర్తింపును 10 గుర్తింపు మంజూరు అంశంలో పాఠశాలలకు మేలు కలిగేలా చర్యలు తసుకోవాలని సూచించటం జరిగిందన్నారు. ఉద్యోగుల జీతాలు వీలైనంత త్వరగా విడుదల చేయించాలని, జూనియర్ కళాశాలల్లో ఏర్పడుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరామన్నారు. ఇందుకు స్పందించిన ప్రవీణ్ ప్రకాష్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ధృష్టికి సమస్యలను తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తామని ఆయన హామీ ఇవ్వటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాఠశాలల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగం వెలకట్టలేనిది



**చేజర్ల,డిసెంబర్15ప్రభాతవార్త:** భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం తన ప్రాణాన్నే ఫణంగాపెట్టిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం వెలకట్టలేనిదని చేజర్ల ఇన్‌చార్జ్ తహసిల్దార్ పొట్టాబ తి న విజయ్‌కుమారు పేర్కొన్నారు. గురువారం అమరజీవి 70 వ వర్ధంతి సందర్బంగా తహసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు ఉమ్మడి రాష్ట్రం నుంచి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కోసం ఆయన 53రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రాణత్యాగ ఫలితమే భాషాప్రయుక్త రాష్ట్రాలని ఆయన పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ విజయలలిత ఆధ్వర్యంలోను, చేజర్ల బస్టాండు సెంటర్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలోను,ఆదూరుపల్లి బస్టాండు సెంటర్‌లో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.హెచ్.వి. లక్ష్మీరాజ్యం , జంగాల లక్ష్మి ల ఆధ్వర్యంలోను ఆదూరుపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్స్‌పాల్ బి.శైలజాకుమారి,వైస్ ప్రిన్స్‌పాల్ నాగలలిత ల ఆధ్వర్యంలో,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, సచివాలయాల్లోను , అంగన్‌వాడీ కేంద్రాల్లోను పొట్టిశ్రీరాములు చిత్రపటాన్ని ఉంచి మాలలు వేసి నివాళులర్పించారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా బాలికలకు వితరణ



**కోవూరు డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన ఎం వెంకటరమణయ్య ఇటీవల మృతి చెందాడు.ఈ నేపద్యంలో రమణయ్య కుమార్తెలైన భవాని ,దుర్గలకు ఒక్కొక్కరికి 20 వేలు చొప్పున పడుగుపాడు సొసైటీలో పిక్సెడ్ డిపాజిట్ చేసి ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా వారిద్దరికి ఆ బాండులు పంపిణి చేశారు.ఈ సందర్బంగా రమణయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి దన్యవాదాలు తెలిపారు.

## అమరజీవికి భారతరత్న ఇవ్వాలి



**బుచ్చి డిసెంబర్ 15 ప్రభాతవార్త** భాషా సంయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని ప్రకటించాలని ప్రాణాలు సైతం దారపోసిన మహోన్నత వ్యక్తి,చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దర్శి బాలనరసింహరావు,జిల్లా ఆర్యవైశ్యసంఘం మాజీ అద్యక్షులు మొగళ్లూరు వెంకటశేషయ్య, సీనియర్ నాయకులు తిరివీధి రాధాకృష్ణయ్యకొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.చెన్నూరురోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద అమరజీవి 70 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వారు మాట్లాడుతు అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ వైశ్యులకోసం కాదని అందరికోసం సాధించారని చెప్పారు.అంటరానితనం పై పోరాటం జరిపి హరిజన,దళితవాడ ప్రజలకు దేవాలయ ప్రవేశం కల్పించి ఎందరో హృదయాలలో నిలిచిపోరాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు పరిక్ష అట్టలు,పెన్నులు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యులు సెక్రటరీ కృష్ణం సురేష్,కోశాధికారి అచ్యుత్‌బాలయ్య,దర్శి చిన నరసింహారావు, పైడా రవీంద్ర, పైడా మల్లికార్జునరావు,రాచూరు మాల్యాద్రి, ఊటుకూరు రాఘవులు,కనిశెట్టి మహేష్,బిజెపి సీనియర్ నాయకులు ఇనుగూరు బాలయ్య,లైన్స్ క్లబ్ అద్యక్షులు సప్తగిరి వెంకటేశ్వర్లు,శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్,రాచూరు శ్రీనివాసులు,అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి అద్యక్షులు సొల్లేటి ప్రభాకర్, తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గిరిజనులకు అన్నదానం



**కావలి రూరల్, డిసెంబరు 15 ప్రభాత వార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంట ఇందిరమ్మ గిరిజన కాలనీలోని గిరిజనులకు బిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్ ఆధ్వర్యంలో గు రువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రఫీ అహ్మద్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందన్నారు. అందులో భాగంగా గిరిజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి నిత్యం చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న బిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. తమ ఆకలి తీర్చిన బిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రహీం ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సి.ఎం సహాయనిధి 6 లక్షలు అందించిన ఎమ్మెల్యే



**ఉదయగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో శ్రీపొట్టి శ్రీరాములు 70 వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉదయగిరి మండలం సంజీవరాజు పల్లి గ్రామానికి చెందిన బడభాగ్ని కేశవరాజు రైలు ప్రమాదంలో కాళ్ళు పోగొట్టుకొని నిస్సహాయ స్దితిలో ఉన్న కుటుంబాన్ని గడగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నియోజకవర్గ ప్రచారకార్యదర్శి శాంతికుమారి పరామర్శించి ఆకుటుంబానికి అండగా వుంటామని హమి ఇచ్చారు. సిఎం సహాయనిధి నుండి 6 లక్షల రూపాయాల చెక్కును గురువారం స్దానిక వైసిపి కార్యలయంలో సంజీవరాజు కుటుంబానికి అందజేశారు.

## ఘనంగా అమరజీవి 70 వర్దంతి




**బుచ్చి డిసెంబర్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో అమరజీవి 70 వవర్ధతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యార్దులకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా కరస్పాండెంట్ నేతనూతల శ్రీదర్ మాట్లాడుతు భాషా సంయుక్త రాష్ట్రాలలో భాగంగా ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం పాటు పడిన వ్యక్తి,చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన కోనియాడారు. అటువంటి మహానీయులను స్పూర్తిగా తీసుకొని భావితరాలు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## షార్ సెంటర్‌లో ఆర్‌ఎస్‌ఆర్ విద్యార్థుల పరిశోధన



**బిట్రగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు ఈ నెల 14వ తేదిన తిరుపతి జిల్లాలోని షార్ సెంటర్‌కు వెళ్లి క్షేత్ర స్థాయిలో శాటిలైట్ ప్రయోగాల గురించి పరిశోధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. సీనియర్ అధ్యాపకులైన డాక్టర్ ఎన్.కృష్ణచైతన్య, జి.శ్రీనివాస్, మాల్యాద్రిరెడ్డి, శ్రీలక్ష్మి, మధు తదితరులు షార్ సెంటర్‌లో గల సీనియర్ టెక్నీషియన్స్ కె.వి.రాధాకృష్ణ, రమాదేవి, సుమలత సహకారంతో వివిధ ఉపగ్రహాలు ప్రయోగించే వీడియో చిత్రాలను తిలకించి తెలుసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.రాజారెడ్డి, ఇసిఇ హెచ్‌వోడి ప్రొఫెసర్ సునీల్‌రెడ్డి, పరిపాలనాధికారి ఆర్.వి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## బోగోలులో అమరజీవి వర్ధంతి



**బిట్రగుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గురువారం స్వర్గీయ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో గోవిందరావు,కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి నివాస ప్రాంతమైన జువ్వలదిన్నె గ్రామంలోని స్మారక భవనంలో,కాంస్య విగ్రహనికి ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవి నివసించిన ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అమరజీవికి భారతరత్న ఇవ్వాలి



**సంగం డిసెంబర్ 15 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ వైశ్యులకోసం కాదని అందరికోసం సాధించారని చెప్పారు.అంటరానితనం పై పోరాటం జరిపి హరిజన,దళితవాడ ప్రజలకు దేవాలయ ప్రవేశం కల్పించి ఎందరో హృదయాలలో నిలిచిపోరాని కొనియాడారు. ఈకార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు ప్రముఖులు పాల్గోన్నా రు. రమేష్‌బాబు, గోపి,రామారావు,వేమామల్లికార్జునరావు,జహంగీర్,మస్తాన్ తదితరులు పాల్గోన్నారు.

## గూడ్లూరువారిపాలెంలో అన్నదానం



**వెంకటాచలం డిసెంబర్ 15,ప్రభాతవార్త** పేదలకు ఎప్పుడు అండగా ఉంటూ అపదలో ఉన్నవారికి చేయూత నిస్తున్న నాయకుడు ఈపూరు మురళీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గూడ్లూరువారిపాళెంలో గ్రామంలో అయన అబిమానులు,పేదలకు అన్నదానం ఏర్పాటు చేసి స్వీట్లు,పండులు అందజేశారు.గ్రామంలోయువత ప్రత్యేకంగా కేక్ కట్ చేసి మురళీధర్‌రెడ్డికి శుబాంక్షాంకులు తెలిపారు.పలువురు పుష్ప గుంచాలతో బాణా సంచా కాల్చి మురళీదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి,గ్రామంలోని అందరికి అన్నదానం ఏర్పాటు చేశారు.

## టిడిపికి రాచాల రాజీనామా



**వెంకటాచలం డిసెంబర్ 15, ప్రభాతవార్త** టిడిపి సీనియర్ నాయకులు మాజీ రూరల్ జడ్పిటిసి సభ్యులు రాచాల రవి కుమార్ యాదవ్ టిడిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేశారు.17వ తేదిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సమక్షంలో వైసిపి పార్టీలో చేరనట్లు వెల్లడించారు.గురువారం మండల పరిదిలోని బురాన్‌పుర్‌లోని విలేకర్లు సమావేశు ఏర్పాటు చేసిన రాజీనామానికి గల కారణాలు వెల్లడిం చారు. రవికుమార్ యాదవ్ మాట్లడుతూ చంద్రబాబు నాయడు మాయమాటలు చెప్పి పార్టీలో చేర్చుకోవటం జరిగిందన్నారు.మూడు ఏళ్ల టిడిపి పార్టీ హయంలో ఎక్కడకూడ బీసీలకు గుర్తింపు ఇవ్వకుండా అవమాన పరచడం జరిగింద న్నా రు.టిడిపి పార్టీలో ఎప్పుడు బీసిలకు న్యాయం జరగలేదన్నారు.బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోని తరువాత తీరని అన్యాయం చేశార న్నారు. అందుకే యువ ముఖ్యమంత్రి బీసీల పక్షపాతి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేయ డానికి ముందుకు రావడం జరిగిందన్నారు.2024లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిఎం,సర్వేపల్లి శాసన సభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి శాసన సభ్యులుగా గెలుపించేందుకు కృషి చేస్తామన్నారు.అనాడు టిడిపి పార్టీ కప్పిన పార్టీ కండవ,పార్టీ జెండాను రాజీనామ పత్రాన్ని కోరియర్ ద్వారా టిడిపి పార్టీ రాష్ట్ర అద్యక్షు లకు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుకి పంపనట్లు తెలిపారు.17న శ్రీడ్స్ కళ్యాణ మండపములో జరిగే కార్యక్రమానికి మండలంలోని బీసి,నాయకులు,వైసిపి పార్టీప్రజా ప్రతినిదులు,నాయకులు, కార్యకర్తలు హాజరు కావలన్నారు.

## పాస్టర్లకు బియ్యం పంపిణి



**ఉదయగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం దాసరిపల్లి గ్రామంలో గలఇండిపెంట్ తెలుగు బాప్టిస్టు చర్చినందు ఉదయగిరి పరిసర ప్రాంతాలలో సేవ చేసున్న పది మంది పాస్టర్లకు బియ్యం బస్తాలు పంపిణి చేశారు.పాస్టర్లకు బియ్యం ఇవ్వాల్సిందిగా పాస్టర్ ఒ జాకోబ్ ,ఎఎంసి పౌండేషన్ వారిని కోరడంతో ఎన్‌ఎన్‌ఎం ప్రెసిడెంట్‌బి .అహారోన్ ముఖ్య అతిధిగా హాజరై పది మందికి రాబోవు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి బియ్యం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి పరిసర ప్రాంతాల పాస్టర్లు పాల్గోన్నారు.

## అల్లూరులో పొట్టి శ్రీరాములు వర్ధంతి



**అల్లూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో, ఎంపిడివో కార్యాలయంలో, కమిషనర్ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చెంచయ్య పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖలు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అల్లూరు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ పణికుమార్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడేదానికి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరవలేనిదని తెలిపారు. ఆర్ఐ సుధీర్, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములకు ఘన నివాళులు



**వరికుంటపాడు,డిశంబర్15,ప్రభాతవార్తః** పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్బంగ ఎం.పి.డి.ఒ కార్యాలయంలో పొట్టిశ్రీ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు ఆద్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈసందర్బంగా ఎం.పి.డి.ఒ మాట్లాడుతు ఆంధ్ర రాష్ట్ర అవతరణకోసం ఆమరజీవి పొట్టిశ్రీ రాములు చేసిన త్యాగం మరువలేనిదన్నా రు.స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంది అడుగుజాడల్లో నడచి గాందీజీ ఆశయసాధనకోసం పొట్టిశ్రీరాములు చేసిన కృషిఘననీయమన్నారు.యువత ఆయనను స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కార్యాలయ సీనియర్,జూనియర్ సహాయకులుశీతారామాంజనేయులు,రామకృష్ణారెడ్డి,సిబ్బంది థామస్,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## అక్షరచైతన్యంను విజయవంతంచేయండి



**వరికుంటపాడు,డిశంబర్15,ప్రభాతవార్తః** అక్షరచైతన్యం రెండవవిడతను విజయవంతంగా పూర్తిచేయాలని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు.గురువారంస్దానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో రెండవవిడతకు సంబందించిన పుస్తకాలను ఇతర సామగ్రిని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు ఎం.పి.డి.ఒ పంపిణీచేశారు.ఇందులో భాగంగ మండలంలో 15సంవత్సరాలనుండి 60 సంవత్సరాలలోపు 285మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని వారికి 31సెంటర్లలో అక్షరచైతన్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఎం.పి.డి.ఒ కార్యాలయ సీనియర్,జూనియర్ సహాయకులు శీతారామాంజనేయులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడిట్‌లో నిజాలు తేలేనా ?



**వరికుంటపాడు,డిశంబర్15,ప్రభాతవార్తః** జాతీయ ఉపాదిహామిపదకం 2020,21,2021,22ఆర్థిక సంవత్సరాలకు సంబందించి ఆడిట్ నిర్వహణకోసం డి.ఆర్.పిలు రావడంతో వరికుంటపాడు మండల ఉపాదిహామి సిబ్బంది గడగడలాడుతు తాము చేసిన అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని భయాందోళనల నడుమ రికార్డులను సిద్దంచేస్తున్నారు.షుమారు 850వర్కులకు గాను 17కోట్ల రూపాయలకుపైగా నిధులు పెద్దచెరువులు,చిన్నచెరువులు,చెక్‌డ్యామ్,హౌసింగ్ లేఔట్లు,హార్టికల్చర్ వంటి పనులకు వినియోగించామని చెపుతుండగ అందులో జరిగిన అవినీతిని సామాజిక తనిఖీ బృందం నిగ్గతేలుస్తుందా అనేది ప్రశ్నార్ధకంగా మారింది.గత ఆడిట్ సమయంలో అప్పటి డి.ఆర్.పిలు మొదట భారి అక్రమాలు జరిగాయని బహిర్గతంచేసి చివరకు ముడుపులు తీసుకొని అవినీతిని కప్పిపుచ్చారన్న వధంతులు మండలంలో వినిపిస్తున్నా యి.నేడు కూడా అలాగే వ్యవహరిస్తారేమోనని అనుమానాలు మండల ప్రజలు వ్యక్తంచేస్తున్నారు.ఆడిట్ బృందానికి ఫీల్డ్ అసిస్టెంట్లు అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు రాచ మర్యాదలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బదిలి అయిన సిబ్బంది కార్యాలయానికి చేరుకొని తమ లెక్కలను సరిచేసుకొనే ప్రయత్నంలో ఉన్నారు .ఏది ఏమైనా ఈసామాజిక బృందం అవినీతి పరుల భరతం పడతారోలేక వారికి కొమ్ముకాస్తారో తెలియాల్సి వుంది.

## అమరజీవి పుస్తక ఆవిష్కరణ



**నెల్లూరుఅర్బన్,డిసెంబరు15,ప్రభాతవార్త:** పాపులర్ సైన్స్ రచయిత, మీడియా విశ్లేషకులు,సాహితీ విమర్శకులు డాక్టర్ నాగసూరివేణుగోపాల్ రచించిన అమరజీవి బలిదానం పొట్టిశ్రీరాములు పోరాట గాథ సంకలనం పుస్తకాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె.వి. ఎన్.చక్రధర్‌బాబు ఆవిష్క రించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చక్రధర్ భాబు, రచయిత డాక్టర్ నాగసూరి వేణుగోపాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్‌ఫేర్ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

## అమరజీవి ఆశయాలను కొనసాగిస్తాం



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాల బాటలో పయనిస్తామని వైసిపి వైశ్య నేతలు తెలిపారు. గురువారం కావలి పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి వైశ్య నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ,అమరా వేదగిరిసుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, రావకృష్ణ, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), ఒరుగంటి రామకృష్ణ, కుదవ వ్యాపారస్తులు కనమర్లపూడి ప్రసాదరావు, మహంకాళిశివకుమార్,తదితరులు పాల్గొని అమరజీవి చేసిన త్యాగాలు తెలియజేశారు.

## అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**వింజమూరు,డిసెంబర్15ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ పరిధిలోని బత్తినవారిపల్లిలోని ప్రధానరహదారి సమీపంలో ఏర్పాటు చేసిన అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ప్రారంభమై ఆదివారంతో ముగుస్తాయని అభయాంజనేయస్వామి భక్తబృందం పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహిస్తారని, శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, ఆదివారం క్షీరాభిషేకం, ప్రాణప్రతిష్ట చేస్తారన్నారు . విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మూడురోజులు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



**వింజమూరు,డిసెంబర్15ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలుపంచాయతీల్లో అభాగ్యులకు మాటిచ్చిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి , ప్రచార కార్యదర్శి శాంతకుమారిలు గురువారం చింతలపాళెం ఎస్సీకాల నీ లోని వికలాంగుడైన గంగపట్ల నాగయ్యకు పెన్షన్ రూపేణా 2వేల రూపాయలు, అదే కాలనీకి చెందిన మానసిక వికలాంగుడు రమేష్‌కు 3వేల రూపాయలను అందజేశారు. అనంతరం నల్లగొండ్ల ఎస్సీకాలనీలో తమ సొంత నిధులతో విద్యుత్ ఏర్పాటుకు, బోర్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఆరవేడులో తల్లిని కోల్పోయిన ముడగందు శ్రీలక్ష్మి అనే చిన్నారికి లక్షరూపాయలు ఫిక్సిడ్ డిపాజిట్ చేసేందుకు చిన్నారికి సంబంధించిన సమాచారాన్ని తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, వైసిపి నాయకులు చీమల హాజరత్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన తిలకించిన ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ ప్రదర్శనకు మండలంలోని 10 ప్రభుత్వ,ప్రవేటు విద్యా సంస్థలు పాలుపంచుకున్నాయి. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజక్టులను ఆసక్తిగా తిలకించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలౌతున్న జగనన్న గోరుముద్ద గురించి విద్యార్థులనుఏ అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సైన్స్ ప్రదర్శనల వల్ల విద్యార్థులలో పోటీతత్వం అలవడుతుందని తెలిపారు. మండల ప్రచారకార్యదర్శి శాంతకుమారి, మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, ఎంఇఒ మస్తాన్‌వలి, సిఐ గిరిబాబు, ప్రధానోపాధ్యాయులు గౌస్‌బాషా పాల్గొన్నారు.

## డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన చైర్‌పర్సన్ సుప్రజ



**బుచ్చి డిసెంబర్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని నగరపాలక పంచాయితీలోని పలువార్డులలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజనగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డితో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలతో కలిసిసమస్యలపై ఆరాతీశారు. దీనిలో భాగంగా డ్రైనేజి సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు డ్రైనేజి సమస్యలు పరిష్కరించే దిశగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జయమ్మకట్ట ,ఖాదర్‌నగర్‌లో, శేషగిరి నగర్‌లో, శ్రీలక్ష్మీ కాలనీలో డ్రైనేజి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మోర్ల మురళీ, కౌన్సిలర్ మోర్ల జయంతి, వైకాపా మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికైన ఆర్ఆర్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



**కావలి రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త** కావలి పట్టణ రామమూర్తిపేటలోని ఆర్ఆర్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పర్యావరణ విభాగంలో ప్రదర్శించిన ప్రదర్శన జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇటీవల కావలి జెడ్పీ పాఠశాలలో జరిగిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పర్యావరణ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించి ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్.కృష్ణజా, ఎస్.కె.సాహిరలు విద్యను అభ్యసించడంతో పాటు వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రతిభను ప్రదర్శించడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. తమ విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసిస్తూ విజ్ఞానంలో ముందంజలో వుండడానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



**మర్రిపాడు, డిసెంబర్15ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి పరిశీలకులు , అన్నమయ్య జిల్లా నుడా చైర్మెన్ ఆండ్రా గురుమోహన్ కోరారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో గురువారం మండల స్థాయి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ పరిధిలోని వాలంటీర్ వ్యవస్థకు సంబంధం లేకుండా గృహసారధుల నియామకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనల మేరకు మర్రిపాడు మండలం నుంచే గృహసారధుల ఎంపిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మండల స్థాయిలో ఒక మహిళ, ఇద్దరు పురుషులతో త్రిసభ్యకమిటీ ఏర్పాటు చేసి త ద్వారా గ్రామ సచివాలయ పరిధిలో ఒక మహిళ, ఇద్దరు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయ పరిధిలో 50కుటుంబాలకు ఒక వాలంటీర్ ఉన్న చోట పార్టీ పరంగా ఒక మహిళ ఒక పురుషునితో గృహసారధుల నియామకాన్ని చేపట్టాలన్నారు. సెల్ వినియోగంలో నైపుణ్యత ఉండి , విద్యార్హత ఉండి, సామాజిక అవగాహన కలిగి , పార్టీ పటిష్టతకు చిత్తశుద్ధితో పనిచేసేవారిని నియమించాలన్నారు. గ్రామాల్లోని నాయకులు చిన్న చిన్న స్పర్ధలను పక్కనపెట్టి గృహసారధుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని గురుమోహన్‌కోరారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోదపా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడానికి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు నడుం భిగించాలన్నారు. పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను ఆత్మకూరు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సారధ్యంలో విజయవంతంగా ముందుకు సాగేందుకు ప్రతి వైసిపి నాయకుడు తమకు తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా పార్టీ పరంగా మండలంలో జరుగుతున్న పలు ఇబ్బందులను ప్రభుత్వ పరంగా రైతులకు సంబంధించిన వ్యక్తిగత రాయితీలు తొలగింపులో ఉన్న సమస్యలను పలువురు ఈసందర్భంగా గురుమోహన్ దృష్టికి తెచ్చారు .ఈవిషయాలన్నింటిని స్థానిక శాసనసభ్యులు విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని ఆయన హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులునాయుడు , వైసిపినాయకులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, మండల వైసిపి నాయకులు ముట్టుకుందు లక్ష్మీరెడ్డి, హజరత్‌రెడ్డి, ఉల్లగంటి శ్రీనివాసులురెడ్డి ,జయరామిరెడ్డి వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవికి నివాళులు



**నెల్లూరు అర్బన్,డిసెంబరు 15, ప్రభాతవార్త:** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో చిరంజీవి, అన్ని విభాగాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజ్యమేలుతున్న మాఫియా




**నెల్లూరు టౌన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం మాఫియా రాజ్యమేలుతుందని, అందులో భాగంగానే రాష్ట్రంలో విద్యుత్ శాఖ అధికారుతో కుమ్మక్కైన రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేల విలువ చేసే మీటర్లను రూ.30వేలను కొనుగోలు చేయిస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ విద్యుత్ కుంభకోణంలో ఎవరెవరి పాత్ర ఏ మాత్రమో త్వరలోనే నిగ్గు తేలుస్తామన్నారు. అధిక రేట్లతో మీటర్లు కొనుగోలు చేయు విషయంలో ఇప్పటికే ఎనర్జీ సెక్రటరీ, మంత్రి సుముఖంగా లేనట్లు తెలుస్తోందన్నారు. అయినప్పటికీ స్వార్థ రహితంగా ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులతో లాలూచీ పడి అధిక ఎమ్మార్పీ రేట్లతో మీటర్లను కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. నేటి సమాజంలో ఐఏఎస్ ఎస్.ఆర్.శంకరన్ లాంటి కలెక్టర్లు మచ్చుకైనా కనబడడంలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటేరియట్‌లో కలెక్టర్ల పనితీరు సరిగా లేదని ఆయన ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీ సెక్రటేరియట్‌లో సాక్షాత్తు కలెక్టర్‌లే తమ విధులకు దుమ్మా కొట్టి తమ దిగువ స్థాయి సిబ్బంది విధులకు రావడంలేదని సమాచారం ఉందని ఆరోపించారు. కలెక్టర్లు దిగువ స్థాయి సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో సెక్రటేరియట్‌లో వివిధ శాఖల సమస్యలు అపరిష్కృతంగానే పేరుకుని ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ మరింతగా పడిపోతుందని దీనిని బట్టి చూస్తే రానున్న కాలంలో బీజేపీ భూస్థాపితం అయ్యే అవకాశం మెండుగా ఉందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజా స్పందనతోనే రాష్ట్రంలో వైకాపా, కేంద్రంలో బీజేపీ చిరునామా లేకుండా పోయే అవకాశం ఉందన్నారు. పట్టుకోమంటే కప్పకు కోపం, వదిలేయమంటే పాముకు కోపం అన్న చందంగా ఓటర్లు అయోమయ పరిస్థితిలో ఉన్నారని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులు



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఏపీఎస్ఐఆర్‌డీపీఆర్ ఆదేశాల ప్రకారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీపీడీపీ, బీపీడీపీ, డీపీడీపీ స్థాయిలో ప్రణాళికా తయారులో భాగంగా జిల్లా మండల, గ్రామ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీఈవో చిరంజీవి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి జెడ్పీటీసీ ఎస్, ఎంపీపీఆర్, ఫ్యాక్లిటేటర్స్, ఫ్రంట్‌లైన్ వర్కర్స్, లైన్ డిపార్ట్‌మెంట్ ఫంక్షన్ నీరర్, సభ్యులకు శిక్షణా కార్యక్రమం 16వ తేదీ ఉదయం 10':30 గంటలకు కొత్త జిల్లా పరిషత్ సమావేశ మందిరం దర్గామిట్టలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డిగ్రీ ఫలితాల్లో యూనివర్శిటీ ప్రథమర్యాంకులు సాధించిన కృష్ణచైతన్య విద్యార్థులు



**నెల్లూరు,డిసెంబరు15 ప్రభాతవార్త–విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అన్నీ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్శిటీ ప్రథమర్యాంకులను కైవశం చేసుకున్నారు. బిఎస్సీ విభాగంలో ఎ.రాజేశ్వరి 99.8 శాతం మార్కులతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా ఎస్‌డి.ఆస్మాసుల్తానా 99.2శాతంతో ద్వితీయ స్థానా న్ని సాధించింది. ఎస్‌కుఎ.బీబీజాన్98.6శాతం,పి.సుజితలు 98.4శాతం మార్కులతో ఉత్తమ ఫలితాలు సాదించారు. బిసిఏ విభాగంలో ఐ.హారిక 97.5శాతం మార్కులతో యూనివరిర్శటీ ప్రథమర్యాంకు కైవశం చేసుకోగా ఎం.మనీష్97శాతం మార్కులతో ద్వితీయస్థానాన్ని, కె.శ్రీనివాసకుమార్96.7 మార్కులతో తృతీ యస్థానాన్ని సొంతం చేసుకున్నారు. బిఎస్సీ లైఫ్‌సైన్స్ విభాగంలో కె.లక్ష్మీ ప్రసన్న 97శాతం మార్కులతో యూనివర్శిటీ ప్రథమర్యాంకు సాదించి సత్తా చాటింది. అలాగే ఎన్.కీర్తి96.5మార్కులు, షేక్.సహ నా జ్95శాతం మార్కులు సాదించారు. బిబిఏ విభాగంలో ఎం.శ్రీలేఖ97శాతం మార్కులతో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచింది. ఎస్‌కె.అబ్దుల్ అజీజ్ 93శాతం, కె.పూజిత92.5శాతం మార్కులుసాదించి ప్రతిభ కనప రిచారు. బికాం విభాగంలో ఆర్.అరుణ96శాతంతో యూనివర్శిటీ ప్రథమ ర్యాంకును కైవశం చేసుకోగా బి.శ్రా వణి 94శాతం మారు ్కలు, ఎన్.ప్రసన్న 93శాతం మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భగా స్థాని క కళాశాలలో ర్యాంకర్లకు అభినంద కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్‌వి. కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతు తమ విద్యార్థులు అన్నీ విభాగాల్లో యూనివర్శిటీ టాపరులుగా నిలువటం గర్వకారణమన్నారు. 3 విద్యార్థులు 99శాతంకు పైగా మార్కులు సాధించారని, 112మంది విద్యార్థులు 95శాంతకు పైగా మార్కులు, 359మంది విద్యార్థులు 90శాంతకు పైగా మార్కులు సాదించి విజయకేతనం ఎగురవేశారన్నారు. గణితంలో 371మంది, స్టాటిస్టిక్స్‌లో 125మంది, అకౌంట్స్‌లో 81మంది, పిజిక్స్‌లో 23మంది, ఎలక్ట్రానిక్స్‌లో41మంది, కెమిస్ట్రీలో 19మంది, బయోటెక్‌లో 4మంది, కం ప్యూటర్స్‌లో 12మంది నూటికి నూరుశాతం మార్కులు సాదించటం అభినందనీయమన్నారు. విద్యతోపాటూ తమ విద్యార్థులు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ చెస్‌విభాగంలో అర్చన, శ్రావ్య, వాలీ బాల్ విభాగంలో అజయ్, అరుణ్, షటిల్ విభాగంలో కార్తికేయ, హాకీ విభాగంలో మరో 9మంది జయకేతనం ఎగురవేయటంజరిగిందన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ బి.సుధారాణి, అడ్మిన్ డీన్ సి.రామాంజనేయులు రెడ్డి, ప్రిన్సిపాల్స్ ఎస్.నాగయ్య, వైస్ ప్రిన్సిపాల్స్ ,అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ విజయారావుకు ఘనస్వాగతం



**రాపూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో నూతనంగా మంజూరైన పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంబోత్సవాని కిగురువారం రాపూరు వచ్చిన జిల్లా పోలీస్ సూపరిడెంట్ విజయారావుకు రాపూరు మండల వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా రాపూరు తెలుగుగంగ అతిధిగృహానికి వచ్చిన వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి రాపూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యాక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులుఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వచ్చిన జిల్లా ఎస్పీకి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న,రాపూరు మండల వైసిపి నాయకులు రాపూరు సొసైటీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, వైసిపి నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి,నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, తదితరులు పూలబోకేను ఆందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులను జిల్లా ఎస్పీకి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా ఎస్పీకి పరిచయం చేశారు.

## అమరజీవి త్యాగం మరువలేనిది



**కావలి, డిసెంబరు 15 ప్రభాతవార్త** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తెలిపారు. అమరజీవి 70వ వర్ధంతిని పురస్కరించుకొని కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆయన ఆమరణ దీక్ష చేపట్టి అశువులు బాసారన్నారు. ఆయన త్యాగంతో తెలుగు వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన ఆశయాల బాటలో అందరు పయనించాలన్నారు. వైసిపి నేతలు జనిగర్ల మహేంద్రయాదవ్, అమరా వేదగిరి సుబ్బరా యుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, కనమర్లపూడి వెంకట నారాయణ, డాక్టర్ మాధవరెడ్డి, రామకృష్ణ, పరుసు మాల్యాద్రి, మండలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి



**రాపూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో నిర్మాణంలో వున్న తహశిల్దార్ కార్యలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యలయం, సబ్ ట్రేజరీ కార్యలయం నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను వెంకటగిరి ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి కోరారు. గురువారం ఆయన నిర్మాణంలో వున్న ఈ భవనాలను పరిశీలించారు. వచ్చే వారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు ఈ నిర్మాణాలను పరిశీలిస్తారని తెలిపారు. ఈ లోపు సాధ్యమైనంతవరకు నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంట్రక్టర్, రాపూరు సొసైటీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, పంచాయితీ రాజ్ డిఇ, ఎఇ వాసు, ఆర్‌డబ్యూఎస్ ఎఇ అంజనేయులు, యంపీడీఓ ఆమోష్ బాబు, వైసిపి నాయకులు నల్లవడ్ల వెంక టరమణా రెడ్డి, శ్రీకిరెడ్డి శశిధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సయ్యద్, బిట్ 2యంపీటీసి రేవూరురామచంద్రయ్య, తదితరులున్నారు.

## ఏఎస్ఐ వెంకటేశ్వర రావుకు ఎస్పీ అభినంధన



**రాపూరు, డిసెంబరు 15 ప్రభాతవార్త** రాపూరు పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ వెంకటేశ్వర రావును గురువారం జిల్లా విజయా రావు ప్రత్యేకంగా అభినందించారు. రాపూరు సర్కిల్ కార్యలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఏస్పీ, ఎఎస్పీ లు కార్యలయం మరమత్తులు నిర్వహణతో పాటుత్వరితగతిన ఈ కార్యలయం పనులు ఎంతో చక్కగా నిర్వహించిన వెంకటేశ్వర రావుకు ఎస్పీ విజయా రావు, ఏఎస్పీహిమావతి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిలు ప్రత్యేకంగా శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ కోటి రెడ్డి, రాపూరు సిఐ నాగమళ్ళేశ్వర రావు, ఎస్ఐ కాంతి కుమార్ తదితరులున్నారు.

## తల్లిపాలు, టీకాలే శిశువులకు శ్రీరామరక్ష



**నెల్లూరు డిసెంబర్ 15, ప్రభాతవార్త–వైద్యం** బిడ్డ పుట్టినప్పటి నుండి క్రమం తప్పకుండా ఇచ్చే తల్లిపాలు, క్రమానుగతంగా సకాలంలో వేయించే వ్యాధి నిరోధక టీకాలే చిన్నారుల నూరేళ్ళ జీవితానికి శ్రీరామరక్షని నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నారాయణ ఆసుపత్రిలో చిన్న పిల్లల విభాగాధిపతి డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో తల్లిపాలు–వ్యాధి నిరోధక టీకాలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా టీకాలు వేయించుకోని పిల్లల్లోనే ఎక్కువగా శిశు మరణాలు, దీర్ఘకాలిక వ్యాధులు సోకుతున్నాయన్నారు. అందువల్ల డాక్టర్‌లు, నర్సింగ్ సిబ్బంది ఈ విషయంలో గర్భవతులు, బాలింతలను చైతన్యం చేయాలన్నారు. డబ్బాపాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. బిడ్డలు ఆరోగ్యంగా పెరగాలంటే మంచి పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. అలాగే తల్లులు సైతం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిపాల వల్ల కలిగే లాభాలను వివరించారు. నారాయణ ఆసుపత్రిలో పురిటి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రత్యేక ఆరోగ్య సేవలందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్న పిల్లల డాక్టర్లు, గైనకాలజిస్టులు తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ ఎస్పీరావ్, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సీతాలక్ష్మి, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ సాంబశివారెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ, డాక్టర్ మంజుప్రభ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించిన మేకపాటి



**సీతారామపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త** ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కున్నారు. మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలోని బిసి కాలనీ ,ఎస్‌సికాలనీలో గురువారం గడగడపకుమన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గడగడపకు తిరుగుతు ప్రజలుఎదుర్కుంటున్న సమస్యలపై తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నసంక్షేమపలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్థానిక ప్రజలుపలు సమస్యలు వారి దృష్టికి తీసుకొనిరాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. బిసి కాలనీలో వైసిపి కార్యకర్తలు ఎస్‌కె రఫీ కుమారుడు వివాహానికి హాజరైఆశీర్వదించారు. ఎస్‌సి కాలనీకి చెందని వికలాంగుడు దియ్యాల శ్రీని వాసులుకు 10 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈఈకార్యక్రమంలో వైసిపి నియోజక వర్గ ప్రచార కార్యదర్శి ఎస్ శాంతకు మారి ,మండల వైసిపి కన్వీనర్ సిహెచ్ సుబ్బారెడ్డి, ఎంపిటిసి చప్పిడి వెంకటమ్మ, సర్పంచ్‌లు దుర్గం సంపూర్ణ, సిహెచ్ దుర్గా ప్రసాద్‌యాదవ్, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, నాయకులు పాణం రమణయ్య, గోర ంట్ల తిరిపాలు, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031